నగలు దుకాణాన్ని ప్రారంభించిన లక్ష్మీ పద్మావతి

విశాలాంధ్ర - దర్శి : దర్శి పట్టణంలో గడియార స్థంభం సెంటర్లో దేవతి వారి అమృత సాయి గోల్డ్ హౌస్ పాన్ బ్రోకర్ షోరూమ్‌ను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి, ఎ.పి ఆర్య వైశ్య మహిళా సంఘము గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మ వతి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్ ని ఆమె ప్రారంభించారు షోరూమ్ యజమానులు దేవతి రామారావు, దేవతి ఈశ్వర సాయి శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి ని శాలువా పూల మాల తో ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సింగరాయకొండ : సింగరాయకొండ స్థానిక కందుకూరు రోడ్డులోని కీర్తి మెడికలౌ రోటరీ క్లబ్-సింగరాయకొండ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో నెల్లూరు నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కన్సల్టెంట్ గుండె, షుగర్ మరియు నరముల వైద్య నిపుణులు డాక్టర్. బాబురావు డాక్టర్ కళ్యాణ్ పట్టణ లోని ప్రజలులకు రక్త పోటు, డయాబెటిస్ వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసర మైన వారికి తగు వైద్యపరమైన సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సింగరాయకొండ - రోటరీ క్లబ్ అధ్యక్షులు మాలె రంగారెడ్డి, జెట్టి సూర్య చంద్ర శేఖరరెడ్డి, పంతగాని వెంకటేశ్వర్లు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : దోమ కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం యాగ్నిక్ ఆదివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు దోమల నియంత్రణ కు తీసుకోవలసినటువంటి పద్ధతులు దోమ కాటుకి గురికాకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, దోమల ద్వారా వ్యాపించు వ్యాధుల నియంత్రణ పై అవగాహన,మరియు సర్ రోనాల్డ్ రాస్ గురించి వివరంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్య అధికారి డాక్టర్ ఎం యాగ్నిక్, మార్కాపూర్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, బీసీ హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మీ నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ డి లక్ష్మీనాయక్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ టీచర్ తులసి నాయక్, ఏఎన్ఎం కే నాగలక్ష్మి పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - ముండ్లమూరు : మండలంలోని పులిపాడు ఎస్సీ కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ బదిలీపై ఉల్లగల్లు ప్రాథమిక పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడు ఎస్.కె మస్తాన్ వలికి కాలనీవాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. చిత్తశుద్ధితో పని చేస్తే తగిన గౌరవం లభిస్తుందని మాజీ సర్పంచి, దర్శి మార్కెట్ యార్డు డైరెక్టర్ దాసరి ఏలియా అన్నారు. అనంతరం ఆయనను పూల మాలలతో దుశ్శాలువతో సన్మానించారు. ఉపాధ్యా యులు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

'చింతలచెరువు'కు శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు: రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కనిగిరిలో ఆదివారము నూతన గృహప్రవేశము చేశారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని సత్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశం మీ జీవితాలలో సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని మన స్ఫూర్తిగా కోరు కుంటున్నానని దారపనేని చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మన్నేపల్లి పెద్దన్న, అంబటి కొండారెడ్డి, పామూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దీన్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - బల్లికురవ : నేడు మండల కేంద్రమైన బల్లికురవ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమీజు అహ్మద్ తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు 60 సంవత్సరాలు దాటిన వారికి కంటి వైద్యులు ఎల్లారెడ్డి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.శుక్లములో ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు.ఆపరేషన్లు అవసరమైనవారిని 24వ తేదీన శంకర్ హాస్పిటల్ పెదకాకాని నందు కంటి శుక్లములకు ఆపరేషన్లు చేస్తారన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అవ కాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కంటి పరీక్షలకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు తీసుకురావాలన్నారు.

'కిడ్నీలు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేస్తాయి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కిడ్నీలు నిరంతరం మన శరీరంలో రక్తాన్ని శుద్ధి చేసి అన్ని అవయవాలకు రక్తాన్ని సరఫరా చేస్తుందని ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ వి.వెంకటనాయుడు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాల యంలో 'మూత్రాశయం, ప్రొస్టేట్ గ్రంధికి సంబంధించిన సమస్యలు-వాని నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ వెంకటనాయుడు ఆరోగ్య సభలో వివరించారు. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసే సామర్థ్యం కోల్పోతే ఆ వ్యాధిగ్రస్తునికి డయాలసిస్ చేయాల్సి వస్తుందన్నారు.

కనిగిరిలో సత్తాచాటిన టీడీపీ

- పల్లె ఉప పోరులో ఘన విజయం
- ఫలించని అధికార బలం, ప్రలోభాలు
- నాలుగు మండలాల్లో జరిగిన వార్డు సభ్యుని ఎన్నికల్లో మూడు చోట్ల టీడీపీ గెలుపు
- ఒక్క వార్డుతో సరిపెట్టుకున్న వైసీపీ
- సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఉప ఎన్నికల్లో టిడిపి వర్గీయులు సత్తా చాటారు. ప్రలోభాలు, అధికార బలం ఉన్న వైసిపి వర్గీయులతో ఢీ అంటే ఢీ అన్నారు. పలుచోట్ల నువ్వా నేను అన్నట్లు పోటీ పడ్డారు. కనిగిరి నియోజకవర్గంలోని సిఎస్పురం, పిసిపల్లి, వెలిగండ్ల, కనిగిరి మండలాల్లో ఒక్కోటి చొప్పున ఖాళీగా ఉన్న నాలుగు వార్డు సభ్యుల ఉప ఎన్నిక పోరు ఉత్కంఠ భరితంగా సాగింది. దీనిలో మూడు వార్డులు టిడిపి దక్కించుకొనగా. వైసిపి ఒక వార్డు గెలిచి సరిపెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్త జోష్ తోరాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కార్యకర్తలు, నాయకులు విజేతలుగా నిలిచిన వార్డు సభ్యులతో సంబరాలు చేసుకున్నారు.పీసీ పల్లి మండలం గుంటుపల్లి పంచాయతీలో మూడో వార్డులో తెలుగుదేశం పార్టీ మద్దతురాలు వడ్డే చిన్నమ్మ 22 ఓట్ల ఆదిత్యతో విజయం సాధించింది. చిన్నమ్మకు 73 ఓట్లు, వైకాపా మద్దతుదారు తక్కెర నళినికు 51 ఓట్లు, ఉప్పుటూరి సంపూర్ణ కు 40 ఓట్లు పోలయ్యాయి. ఈ విజయంతో తెదేపా నాయకులు కార్యకర్తలు సంబరాల్లో మునిగి పోయారు. సిఎస్పురం మండలంలోని చెన్నపునాయునిపల్లి పంచాయతీలో ఆరో వార్డు ఉప ఎన్నికల్లో తెదేపా మద్దతు దారు యనమల వెంకట నాగరాజు నాలుగు ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు. కనిగిరి మండలం గురువాజీపేట పంచాయతీలోని రెండవ వార్డ్ లో తెదేపా మద్దతు దారులు రెక్కల సుశీల వైకాపా మద్దతు దారులపై 27 ఓట్ల ఆదిత్య విజయం సాధించారు. మొత్తం 214 ఓట్ల గాను సుశీలకు 98 ఓట్లు రాగా వైకాపా బలపరిచిన రెక్కల లక్ష్మమ్మ కు71 ఒక్క ఓట్లు వచ్చాయి. సుశీల విజయం పట్ల మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ తెదేపా కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు.వెలిగండ్ల మండలంలో పందు పంచాయతీ నాలుగో వార్డ్ లో వైకాపా మద్దతుదారులు కుమ్మరి కుంట్ల మరియమ్మ ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. కనిగిరి నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ వార్డుల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఫుల్ జోష్ గా కనిపించారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న తీవ్ర అసంతృప్తి పంచాయతీ ఉప ఎన్నికల్లో పూర్తిస్థాయిలో గెలిపించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు చెబుతున్నారు.

క్యాంపు కార్యాలయం ప్రారంభించిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు

విశాలాంధ్ర - కనిగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ఆదివారం కనిగిరి పట్టణంలోని కొత్తూరులో క్యాంపు కార్యాలయాన్ని నమ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కనిగిరి పట్టణంలో సొంత భవనంలో క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలు ఎవరైనా కార్యాలయాన్ని సందర్శించ వచ్చని అన్నారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గం యువ నాయకులు వై మనోజ్ రెడ్డి, పారిశ్రామికవేత్త చింతలచెరువు సుధాకర్ రెడ్డి, జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, దద్దాల నారాయణ యాదవ్, మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతలూరి ప్రకాశం, ఎంపీపీ రామన లక్ష్మీ తిరుపత రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, వైసీపీ నాయకులు నారాయణస్వామి ఉన్నారు.

విఠలాపురంలో పర్యటించిన డాక్టర్ బూచేపల్లి

విశాలాంధ్ర - తాళ్లూరు: దర్శి మాజీ శాసనసభ్యులు వైసీపీ నాయకులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శనివారం రాత్రి మండలంలోని విఠలాపురం గ్రామంలో పర్యటించారు. విఠలాపురం గ్రామానికి చెందిన తాళ్లూరు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ కోటిరెడ్డి వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు .అనంతరం ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, పేరుపేరునా వైసీపీ నాయకులు, కార్యకర్తలను పలకరించి, వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కోటిరెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి, విఠలాపురం సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి, ప్రకాశం జిల్లా వై.సి. పి.యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ , ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గుంటి గంగలో భక్తుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం, తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగ క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుండే కాక, జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కలు తీర్చుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పూజారిణి పి. విజయలక్ష్మి గుంటి గంగ మూలవిరాట్ ను పట్టు వస్త్రాలతో, బంగారు, వెండి ,ఆభరణాలతో, పూలమాలలతో అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్ రెడ్డి దేవాలయంలో ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్య వేక్షించారు. 324 దర్శనం టికెట్లు, 8 వాహన పూజలు జరిగాయని ,అమ్మవారికి భక్తులు 10 చీరలు, 3265 రూపాయల విరాళాలు అందించారని, ఆదివారం ఒక్క రోజు 6905 రూపాయల ఆదాయం లభించి నట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వివాహ వేడుకల్లో ఎంఎల్ నారాయణ, దారపనేని

విశాలాంధ్ర - ఒంగోలు : పట్టణ సిపిఐ సీనియర్ నాయకులు వజ్రాల సుబ్బారావు, అంకమ్మ దంపతుల కుమారుడు సురేంద్రబాబు, నరసరావుపేటకు చెందిన ముక్కంటి కోటేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె వెంకట సుమల వివాహ మహోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో వైభవముగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మాజీ సింగల్ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి దశరథ రామయ్య, తెలుగు యువత నాయకులు లక్ష్మీ నరసిపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ఆర్ వెంకట్రావు, సయ్యద్ యాసిన్, కే వీరారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా మొహిద్దీన్, సయ్యద్ అమీర్ బాబు పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ కాజారాంతుల్లా తదితరులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

టెంట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం

మంటల్లో చిక్కుకొని బంగారం వ్యాపారి మృతి

విశాలాంధ్ర - దర్శి: దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో డి.వి.ఎస్ నగర్‌కు సమీపంలో ఒక టెంట్ హౌస్‌లో ఆదివారం ఉదయం 5గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించింది. అందులో ఉన్నటువంటి పోతం శెట్టి ప్రసాద్ మంటలో చిక్కుకొని శరీరంలో ఎక్కువ భాగం కాలిపోయింది. దర్శి అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పి క్షత గాత్రుడిని 108వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. టెంట్ హౌస్ నిర్వాహకులు ఎ.బక్కయ్యకు సుమారు నాలుగు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించింది.

చెన్న మల్లేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర -ముండ్లమూరు : (మండలంలోని జమ్మలమడక గ్రామంలో ఆదివారం శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి సహిత దుర్గామాత, మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వర సహిత పరివార దేవత ఆలయం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6:30 గంటల నిమిషాలకు గురు ప్రార్ధన, గోపూజ, ప్రాంతంకాల మండప పూజలు, దీక్ష హెూమాలు, గర్తన్యాసము, ధారాన్యాసము, పంచలోహన్యాసము, విగ్రహాల పూజా కార్య క్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. శుభ ముహూర్తము 12 గంటల 30 నిమిషాలకు శిఖర ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్ట, ధ్రువబింబ ప్రతిష్ట, జీవద్వాజ ప్రతిష్ట, మహా మంగలి పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజస్తంభ శిఖర కలశ పున ప్రతిష్ట కార్యక్రమాల కు పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ త్రిపురారి బట్ల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

చింతలచెరువు గృహప్రవేశంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కనిగిరిలో ఆదివారము నూతన గృహప్రవేశము చేశారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి పాల్గొని సత్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దద్దాల నారాయణ, నారాయణ స్వామి, మాట్లాడుతూ గృహప్రవేశం మీ జీవితాలలో సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆయురా రోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నని దద్దాల నారాయణ, నారాయణస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

320 మందికి వైద్యపరీక్షలు

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో ని శ్రీకమ్మవారి శ్రీరామమందిరం కమిటి వారి సహకారంతో ఒంగోలు ఉపాస్ స్పెషాలిటీ హస్పిటల్ ఆద్వర్యంలో ఆదివారం ఉప్పుగుండూరులోని శ్రీకమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డాక్టర్లు చవల ప్రకాష్, కె.అనిల్ కుమార్, చివుకుల శ్రీధర్, కె.జోత్స్న, పోకూరి శ్రీనివాస్, జి శ్రీనివాసులు, ఉమాపతి చౌదరి, అనపర్తి శ్రీనివాసరావు తదితరులు గుండె, ఊపిరితిత్తులు, కీళ్ళు, మెదడు నరములు స్త్రీవ్యాదులు నరములు పక్షవాతం తదితరవ్యాదులతో పాటు బిపి షుగర్, ఇసిజి 320మందికీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేసారు. గ్రామీణప్రాంతాల్లో వైద్య శిబిరం నిర్వహించి మమ్ములను ప్రోత్సహించిన ఆలయ కమిటికి ఉపాస్ ఆస్పత్రి డైరెక్టర్లు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమానికి నిర్వాహకులుగా బెల్లం సీతారామయ్య, కాట్రగడ్డ చంద్రబాబు, గోగినేని ఆంజనేయులు, కనగాల శ్రీనివాసరావు, కె.సెల్వం, తెలగతోటి జాన్సన్, విశ్రాంత హెల్త్ సూపర్వైజర్కె ఎల్ నాగేశ్వర రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్ ఇండోర్ స్టేడియంలో షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-పామూరు: ఎస్‌జిఎస్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ శనివారం రాత్రి స్థానిక అంకాలమ్మ వీధిలోని ఎస్‌జిఎస్ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. విజేతలకు దాతల సహకారంతో బహుమతులను అంద జేశారు. కోట వెంకటప్రసాద్ సహకారంతో పదివేల రూపాయల మొదటి బహుమతిని మార్కాపురం చెందిన రమేష్, గిడెన్ లు సాధించారు. డాక్టర్ నయిమ్ సహకారంతో 7000 రూపాయల రెండవ బహుమతిని పామూరుకు చెందిన రవితేజ నాగూర్‌లు సాధించారు. టిడిపి యువ నాయకులు పండిట్ హరీష్ సహకారముతో 5000 రూపాయలు మూడవ బహుమతిని టంగుటూరు కు చెందిన భరత్, కిట్ లు సాధించగా, ఎం సి ఆర్ నారాయణ సహకారంతో నాలుగో బహుమతి 4000 రూపాయలను పామూ రుకు చెందిన నారాయణ, నానిలు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు డాక్టర్ కోటపాటి శ్రీనివాసులు జ్ఞాపకార్థం డాక్టర్ కోటపాటి కార్తీక్ షీల్డ్ బహుమతులు ప్రధానం చేశారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతి పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంట అంజిబాబు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అంజిబాబు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ లాంటి మంచి మనుషులు అరుదుగా ఉంటారని ఆయన తెలిపారు. ఆయన ప్రధానిగా ఉన్నా సమయంలో దేశానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మనం వెలకట్టలే నివని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ప్రధానిగా రాహుల్ గాంధీని కూర్చో పెట్టడానికి తమ వంతుగా ప్రయత్నం చేస్తానని అంజిబాబు తెలిపారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పటాన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, మహిళ అధ్యక్షురాలు దండు రేణుక, దోనేపూడి రవి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు: ఈనెల ఆగస్టు15వ తేదీన 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మెరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అవార్డు గ్రహీత లకు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అధ్యక్షులు ఒబిలిబోయిన వెంకటయ్య అధ్యక్షతన యాదవ ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ ఆత్మీయ సభలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులుగా అత్యున్నత సేవలు అందించి అధికారుల మన్ననలు పొంది ఉత్తమ అధికారులుగా పురస్కారము పొందిన నంద్యాల శ్రీనివాసులు యాదవ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొమరోలు నందు ప్రిన్సిపాల్‌గా పని చేయుచున్నారు. వై.పి రంగయ్య యాదవ్ విఆర్ఓ గిద్దలూరు పట్టణం నందు పని చేస్తున్నారు. నన్నెబోయిన మోహన్ కృష్ణ యాదవ్ హార్టికల్చర్ ఆఫీసర్ గిద్దలూరు నందు పనిచేస్తున్నారు. ఇటీవలే రాష్ట్ర 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్య క్షులుగా ఎన్నుకోబడినఓ వెంకటయ్యను, ఇటీవలే గిద్దలూరు మండలానికి ఎంఈఓగా వచ్చిన జింక వెంకటేశ్వర్లును, దేవాలయానికి రూ.10వేలు విలువ 20 కుర్చీలు బహు కరించిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యలను దేవాలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘాలు,యాదవ ఉద్యోగ సంఘాలు, నియోజకవర్గంలోని యాదవ యువత అందరు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్య దర్శి చల్లా రమేష్,డాక్టర్ వేణుగోపాల్, గోపాలకృష్ణ, గురువయ్య, గుర్రం కృష్ణ బాబు, రవికాంత్, బాల గురవయ్య పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: హనుమంతుని పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సతీమణి రజని సోదరి కుమార్తె పేరం నాగమణిషా వివాహ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హనుమంతునిపాడు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు ఉపాధ్యాయులు, హనుమంతునిపాడు మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, మాజీ మండల విద్యాశాఖ అధికారి సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మరియు గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, సూరపురెడ్డి రామలింగారెడ్డి, శ్యామల పుల్లారెడ్డి,దేవిరెడ్డి తిరుపతిరెడ్డి,దేవిరెడ్డి శ్రీని వాసులురెడ్డి, ఉపాధ్యాయులు సాని కొమ్ము రోసిరెడ్డి, సైకం కాశిరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వ రరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.

ఆలమూరి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో కొమరోలు గ్రామానికి చెందిన ఆలమూరి సంజీవరెడ్డి లక్ష్మీదేవి దంపతుల కుమారుడు మారుతి రెడ్డి, నిధి శ్రీలకు జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఆదివారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు గోడి ఓబుల్ రెడ్డి,పందన బోయిన గోపాలకృష్ణయ్య, వెంకట రామిరెడ్డి, తిరుమల రెడ్డి, శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు.

గంగ దేవాలయంలో గంగసాని, పువ్వాడి పూజలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని వగ్గంపల్లె గ్రామంలో వేలిచి ఉన్న గంగమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో కళ కళలాడుతూ, సుఖ సంతోషాలు, ఆనంద ఉత్సాహాలతో మండల ప్రజలు చల్లగా ఉండాలని గంగమ్మ తల్లిని కోరు కున్నట్లు వారు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గిద్దలూరు: పట్టణంలోని కుమ్మరమకట్ట సెంటర్ నందు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండల గ్రామాలను ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరంలో ఓపి 496 మంది,ఐ సర్జరీస్ 63 మంది,ఈ ఎన్ టి సర్జరీస్ 76 మంది,జనరల్ సర్జరీస్ 15,ఆర్తో ఆపరేషన్ 9,వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. దీర్ఘకాలిక జబ్బుతో బాధపడే వారికి ఆపరేషన్ అవసర ము ఉన్నవారికి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలియజేశాను.

వడ్డెర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : వడియరాజులకు ఎస్టీ సాధన కోసం,సకల జీవన రంగాలలో సామాజిక అభివృద్ధి కోసం ఈనెల 27న ఒంగోలులో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన వడ్డెర మహాసభను జయప్రదం చేయాలని వడ్డెర సంఘం నాయకులు 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు వడ్డెర సోదరులకు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మహాసభ కరపత్రాలను అద్దంకిలో ఆవిష్కరించారు.మహాసభకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం,వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవెళ్ల రేవతి,వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీశైలం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తన్నీరు ధర్మరాజు హాజరవుతున్నట్లు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్.ఆర్.అండ్.పీ.ఎం. హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా చీరాలలోని కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం,నిత్యావసర వస్తువులు వితరణ చేశారు.వాకర్ ఎన్.వి.సుబ్బారావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.

22న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర - కనిగిరి : మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని..చర్చలకే పరిమిత మవుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అన్నారు. ఆదివారం దర్శి చెంచయ్య భవన్లో కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదిశగా ఆలోచించడం లేదన్నారు. గత జులైలో సమ్మె జరిగి ఏడాది దాటినా ఏఒక్క సమస్యపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణం అన్నారు. గత జూన్ 27న సమస్యలపై అర్జీలు తీసుకొని 50 రోజులు దాటినా కార్మికుల పిఫ్,ఈసి సమస్యలు ఎక్కడ పరిష్కారం కాలేదని,పర్మినెంట్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు తెరవలేదని, కరోనా విపత్తులో ప్రాణాలు తెగించి పనిచేసి మరణిస్తే ఇంతవరకు ఎక్రేషియ కాదు కదా కనీసం సంతాపాన్ని కూడా ప్రకటించక పోవడం పారిశుధ్య వృత్తిని, కార్మికులను అవమానించడమేనని యూనియన్ భావిస్తోం దన్నారు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనాలు రూ.18,500 అమలు చేయాలన్నారు. 2ఏండ్లు దాటినా సరెండర్ లీవుల ఎంక్యాష్మెంట్ కార్మికులకు అందివ్వకపోవడం ప్రభుత్వపు నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. పొరుగు సేవల సిబ్బందికి హెల్త్ అలవెన్సులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి ఏడాది దాటినా అతీగతి లేని తరుణంలో చర్చలు కాదు పరిష్కారాలు కావాలంటూ ఆగస్టు 22న ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిపి రామారావు, కనిగిరి నగర పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ నాజర్, కిరణ్, అశోక్, మస్తాన్, కోటయ్య, మధుబాబు, ఐజాక్, తాజుద్దీన్, ఇఫ్రాస్, సురేష్ పాల్గొన్నారు.

జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికొదిలేసి సహజ వనరులను దోచుకుంటున్న జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, ప్రజలు ఓట్లు తనకు వెయ్యరని నిర్ధారించుకొని భారీగా ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని అర్హులైన ఒక్క ఓటును కూడా తీయనిచ్చే ప్రశక్తే లేదని,అక్రమంగా తప్పు చేయాలంటే, ఎవరైనా భయపడేలా ప్రజాస్వామ్య యు తంగా పోరాటం చేస్తామని, అక్రమాలకు పాల్పడిన ఎవ్వరిని వదిలే ప్రసక్తేలేదని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పర్చూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుండి దోపిడీకి తెరలేపారని ఇసుకను సంవత్సరంపాటు దొరకకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు రోడ్డున పడేశారని విమర్శించారు.ప్రభుత్వమే మద్యం దుకాణాలు తెరచి తమ సొంత బ్రాండ్లను అధిక ధరకు విక్రయిస్తూ కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.చివరకు గంజాయి, డ్రగ్స్,కొకైన్ వంటి విష పదార్థాల వ్యాపారం నిర్వహిస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలు పూర్తి వ్యతిరేకతను గమనించిన జగన్ రెడ్డి ప్రజల ఓట్లతో తిరిగి అధికారంలోకి రాలేమని భావించి రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు భారీ కుట్రకు తెరలేపారన్నారు.పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని గత మూడు నెలలుగా ప్రచారం చేసి నేడు 10వేల ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు.ఒక వ్యక్తి ఫారం 7లు తమ ఫోన్ నెంబర్తో కేవలం 5 మాత్రమే దరఖాస్తు చేయాలని కానీ ప్రస్తుతం ఒకే వ్యక్తి వందల సంఖ్యలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు.ఈ సంఖ్య ఇంకా పెరిగి మరో రెండు రోజుల్లో పెరిగే అవకాశం ఉందని పోలీసులే బిఎల్వోలతో దరఖాస్తు చేయించడం దారుణమన్నారు.

- అధికార కుట్రలను తిప్పి కొడతాం

గత నెలరోజులుగా జరుగుతున్న వైసిపి కుట్రల పట్ల తాను అప్రమత్తంగానే ఉన్నానని ఇప్పటికే రెండుసార్లు పూర్తి ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖరాసి ఫోన్లో వివరించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండి తీరుతుందని దీనికోసం ప్రజల పక్షాన పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే బ్రహ్మాస్త్రమని మంచి నాయకులకు అండగా ఉండేందుకు, దుర్మార్గ నాయకులకు బుద్ధి చెప్పేందుకు ప్రజలకు ఓటు హక్కే ఆయుధం అన్నారు. అటువంటి ఓటు హక్కు వైసిపి కుట్రలతో ప్రమాదంలో పడిందన్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు ఓటర్లు అప్రమత్తంగా ఉండి సరైన ధృవపత్రాలతో కుట్రలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అఖండ విజయానికి కృషిచేసి చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.పర్చూరు నుండి టిడిపికి 25వేల మెజార్టీతో పసుపు జెండాను ఎగరేద్దా మని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఓటర్ల తొలగింపులో అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పక తప్పదన్నారు.రూల్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటివారి కైనా శిక్ష తప్పదని అర్హులకోటలో తొలగించకుండా ఎక్కడికైనా వెళ్తామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఇంతటి దుర్మార్గపు ఘటన దేశ చరిత్రలో లేదన్నారు. న్యాయపరంగా పోరాటం చేస్తాం నిబంధన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకునే వరకు వెనకడుగు వేసేదేలేదన్నారు.తొలుత ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల టిడిపి ఇంచార్జ్ యం. కొండయ్య, మండల పార్టీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, పోద వీరయ్య, నాయుడు హనుమంతరావు, షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

ఏఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంటరానితన నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత బహుజన యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ బాపట్ల పట్టణంలోని పూర్ణా ప్యాలస్ నందు ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చార్వాక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది టీ.జే.జి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో తొలుత చార్వాక మాట్లాడుతూ ప్రజా వాగ్గేయకారుడు, పీడిత ప్రజల గొంతుక గద్దర్ భౌతికంగా మనల్ని వీడినా తూటాలాంటి ఆయన పాట పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటుందన్నారు.ఆధిపత్య కులాల దూకుడు పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజన శ్రామిక ప్రజల విముక్తి కోసం గద్దర్ తన ఆట పాట ద్వారా విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ప్రజా గాయకుడు రమణ బృందం పాడిన గద్దర్ పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజం బాబు, యానాది హక్కుల సంఘం నాయకుడు తిరువీధుల శంకర్ ప్రసాద్, సిపిఐ డెమోక్రసీ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాద్, పఠాన్ రాజేష్ ముస్లిం మైనార్టీ నాయకులు, భాస్కర్ గౌడ్, మోహన్ కుమార్ ధర్మ ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు, దుడ్డు జాన్ ప్రసన్న బాబు, బిఎస్పీ కోటేశ్వరరావు విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలకు అభ్యున్నతి

- పార్లమెంట్ నాయకురాలు పల్లం సరోజిని

విశాలాంధ్ర - బాపట్ల రూరల్: తెలుగుదేశంపార్టీతోనే మహిళా అభ్యున్నతి సాధ్యమని పార్లమెంట్ మహిళా నాయకురాలు పల్లం సరోజిని తెలిపారు. బాపట్ల మండలంలోని పిన్నిబోయినవారిపాలెంలో ఆదివారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలో భాగంగా మహాశక్తి కార్ క్యాంపైన్ ప్రోగ్రాం నిర్వహించారు. సరోజిని మాట్లాడుతూ టిడిపి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 అందిస్తామని 19 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి ఆడపిల్లని కింద నెలకు 1500 రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తారన్నారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు క్యాష్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలందరికీ టిక్కెట్టు లేని ప్రయాణ సౌకర్యం కలిగిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకులు హైమవతి, కాగిత నాగభూషణం కుమారి, సంధ్య, గ్రామ పార్టీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

28న ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విసికె పార్టీ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్కరణ సభ ధూమ్ ధామ్ కళావాహిని ఆధ్వర్యంలో ఈ నెల 28వ తారీఖున గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 3 గంటలకు గద్దర్ సంస్కరణ సభ ఏర్పాటు చేస్తున్నామని విసికె పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ అంబేడ్కర్ రమాబాయి విగ్రహాల సంస్కరణ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సలగల చంటిబాబు, తురుమెళ్ళ అమ్మేశ్వరరావు, సలగల ఎలీషా, నల్లపు నీలంబ్రం, నర్రా గోపి,తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమం భవనం ప్రారంభం

విశాలాంధ్ర - మార్టూరు : అమ్మ ఆశ్రమం నూతన భవనం ప్రారం భోత్సవం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, హార్టికల్చర్ జెడి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పావులూరి హను మంతరావు ప్రారంభించారు. మూడున్నర సంవత్స రాలుగా వృద్ధులకు నిరంతరం అన్నదానం జరిపిస్తున్న అమ్మ ఆశ్రమం దాతల సహాయంతో వారి వసతి కొరకు నిర్మిస్తున్న ఈ భవనాన్ని ప్రారంభి ంచడం నాకెంతో గర్వకారణం అని శాసనసభ్యులు రవికుమార్ అన్నారు. దీనికి సహాయాన్ని అందించిన దాతలు నిర్వహిస్తున్న అధ్యక్షులు గుంటుపల్లి చెందును అభినందించారు పావులూరు హనుమంతరావు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న అధ్యక్షులు చందును అభినందిస్తూ ఆశ్రమానికి 50 వేల రూపాయలు విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకులు చందు విజయలక్ష్మి దంపతులకు అందించారు. ఆదివారం కొండ్రగుంట జయబాబు కుమారుడు సుజిత్ భవ్య వివాహ వార్షికోత్సవం సందర్భ ంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండగుంట లక్ష్మీనారాయణ చల్లగుండ్ల కృష్ణ జాస్తి శ్రీ రంగనాయకులు అసిస్ట్ సూర్యనారాయణ మచ్చా అనంతాచారి(బాబు) దాతలు పాల్గొన్నారు. 50 వేల రూపాయలు సహాయాన్ని అందజేసిన హనుమంతరావు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు

ఫైబర్ బోటు ప్రమాదంలో ముగ్గురు గల్లంతు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఫైబర్ బోటు మునిగి ముగ్గురు గల్లంతవగా ఒకరు ప్రాణాలతో బయటపడిన విషాద సంఘటన ఆదివారం నిజాంపట్నం హార్బర్ సమీపంలో జరిగింది.నిజాంపట్నం ఎస్.ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా నాగాయలంక మండలం ఏలేటి దిబ్బ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ సోంబాబు అతని భార్య పిల్లలతో కలిసి అతనికి ఉన్న బోటులో శనివారం సముద్రంలోకి వేటకు బయలుదేరారు.రాత్రంతా వేట చేసుకుని వచ్చిన మత్స్య సంపదను అమ్ముకునే నిమిత్తం నిజాంపట్నం హార్బర్‌కు వస్తున్న క్రమంలో సముద్రం నుండి హార్బర్‌కు వచ్చే మార్గంలో మొగ దగ్గర ఒక్కసారిగా పెద్ద అలలు రావటంతో బోటు అదుపుతప్పి అక్కడ ఉన్న రాళ్లకు గుద్దుకుని తిరగబడింది.దీంతో బోటులో ఉన్న నలుగురు నీటిలో పడిపోయారు. సోంబాబు ఈత కొట్టుకుంటూ ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోగా అతని భార్య అయిన సాయి వర్థిక (25), పిల్లలు తనీష్ కుమార్ (7), తరుణేశ్వర్ (11 నెలల బాబు) నీటిలో పడి గల్లంతయ్యారు.ఇప్పటివరకు గల్లంతయిన వారి ఆచూకీ తెలియలేదని, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లుగా ఎస్ఐ తెలిపారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ రమేష్ తెలిపారు.

నిలిచిన తారు రోడ్డు నిర్మాణ పనులు

ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలో పలు గ్రామాలకు వెళ్లే గ్రామీణ రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోవడంతో చోధకులు వాహన చోదకులు ఇబ్బం దులు పడుతున్నారు. మండలంలోని మునగపాడు నుంచి ముమ్మాయ పాలెం పాతపాడు నుంచి మెట్టువారిపల్లి అంబాపురం నుంచి బురద పాలెం వాగు మడుగు నుంచి గనివానిపాడుకు వెళ్లే గ్రామీణ రహదారు లను తారు రోడ్లుగా మార్చేందుకు పనులు ప్రారంభించి కంకర పరిచి ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ తారు వేయలేదు కొంతమేర మాత్రమే పనులు పూర్తి చేశారు. అయితే బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారు పనులను నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే చౌదకులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపో లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుచున్నారు.

వివాహ వేడుకల్లో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో మోరబోయిన వారి వివాహ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ, హెచ్ఎంపాడు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డిలు పాల్గొని పెండ్లి కుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కత్తి కిషోర్, కత్తి తిరుపాలు,మహేంద్ర, పోలిచర్ల ఇరిమియా,మాస్ యాదవ్ మరియు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

విశాలాంధ్ర - మర్రిపూడి : మండలంలోని పల్లాయి పాలెం లో పాము కార్టు గురైన గోపిరెడ్డి రమణారెడ్డి శనివారం రాత్రి మృతి చెందినట్టు సమాచారం అందింది. అందిన సమాచారం ప్రకారం గురువారం గ్రామంలో చెరువు కట్ట వద్ద మా దానిలో వరి నారు పోసేందుకు పొలాన్ని సిద్ధం చేస్తుండగా ఆయనను పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో పొదిలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి అదే రోజు ఒంగోలు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు గురువారం నుండి చికిత్స పొందుతున్న రమణారెడ్డి శనివారం రాత్రి చనిపోయినట్లు సమాచారం.

ప్రైవేటు కార్యక్రమంలో బీఎన్

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండలంలోని పోతవరం గ్రామంలో నన్నూరు శేషయ్య దశదినకర్మ కార్యక్రమం ఆదివారం జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్. విజయ్‌కుమార్ శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి వెంట పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, గ్రామ పార్టీ అధ్యక్షులు శరత్ బాబు, చెరుకూరి వెంకట్, పార్లమెంట్ ఎస్సీ సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంఛార్జి ఎం.ఎం.కొండయ్య ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. గ్రామ బొడ్డురాయి కూడలి నుండి ఇంటింటికి తిరుగుతూ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే మహిళల అభ్యున్నతి, అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందిన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం అన్నారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి నినాదంతో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తిరుపతి నుండి విశాఖ వరకు ఈనెల 17నుంచి సెప్టెంబర్ 8వరకు తలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ సీపీఐ విస్తృత కార్యవర్గ సమావేశం ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తన్నీరు శింగరకొండ మాట్లాడుతూ సీపీఐ బస్సు యాత్ర ఈనెల 28న అద్దంకి నియోజకవర్గంలో ఉంటుందని పట్టణంలో ఉదయం 10 గంటలకు జరపబోయే రోడ్‌షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు ప్రజలందరూ హాజరై బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు నక్కా ఆంజనేయులు, సీపీఐ సీనియర్ నాయకులు కెవిఎల్‌డి, ప్రసాద్, అద్దంకి నాగేశ్వరరావు, వల్లెపు నరశింహం, ముస్తాఫా, మేకల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ నాగరాజుకు బండి రాజన్‌బాబు అవార్డు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి విజయవాడ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి నిర్వహించిన ఛాయాచిత్ర పోటీలో జిల్లాలోని బాపట్ల మండలం ముత్తాయపాలెంకు చెందిన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పి.వి.యస్. నాగరాజు తీసిన బ్యూటిఫుల్ నేచర్ అనే ఛాయాచిత్రానికి బండి రాజన్ బాబు మెమోరియల్ అవార్డ్ వచ్చింది. పింగళి వెంకయ్య రోటరీ ప్లాటినం జూబ్లీ సెంటర్ ఆడిటోరియం గుణదల విజయవాడలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ సహకార మార్కెటింగ్ శాఖల సలహాదారు బత్తుల బ్రంహానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ 6వ బెటాలియన్ కమాండెంట్ కెవియస్‌వి.సుబ్బారెడ్డి ఐ.పిఎస్ చేతుల మీదగా నాగరాజు అందుకున్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి ప్రధాన కార్యదర్శి కానాల సుదాకర్ రెడ్డి సహాయ కార్యదర్శి తుమ్మలపల్లి వీరభద్రరావు వైస్ ప్రెసిడెంట్ శంఖం సురేష్ ఉభయ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.అవార్డు వచ్చిన సందర్భంగా బాపట్ల ఫోటోగ్రాఫర్స్ నాగరాజును అభినందించారు.